# చిన్నారులకు అమృత హస్తం..

- చిల్డ్రన్స్ డే వరకు అమృత ఆస్పత్రి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం
- ఫ్రీ ఓపీతో పాటు ల్యాబ్ పరీక్షల్లో 30శాతం రాయితీ
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండీ డా.బాబురావు



**శామ్, నవంబర్05(కెరటం ప్రతినిధి)**

చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని చిన్నారులకు తమవంతుగా చేయూత అందించాలన్న సంకల్పంతో అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఓ మహెూన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వైద్య రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఈ ఆస్పత్రి చిన్నారులకు బాసటగా నిలవాలన్న మంచి ఆలోచనతో ఈ నెల 14వరకు బాలల దినోత్సవం సందర్భంగా ఫ్రీ ఓపీతో పాటు ల్యాబ్ పరీక్షల్లో 30శాతం రాయితీ కల్పించి గొప్ప కార్యానికి ముందడుగు వేసింది. ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ డీసీహెచ్(పిడియాట్రిషన్), డాక్టర్ రాజేష్ ఎండి(పిడియాట్రిషన్)తో పాటు ప్రముఖ చెస్ట్ వైద్య నిపుణులు, అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఇరుకు బాబురావు, ప్రముఖ గుండె వైద్య నిపుణులు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. చిన్న పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యలకు అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండడంతో పాటు అత్యంత అనుభజ్ఞులైన వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. వీటితో పాటు ఆస్పత్రిలో ఎన్ఐసీయూ, పీఐసీయూ అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు పిల్లలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు సైతం మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుంది.

### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బాలల దినోత్సవం వరకు అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రత్యేకంగా అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని అమృత ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇరుకు బాబురావు తెలిపారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులకు తమ ఆస్పత్రి ద్వారా ఎంతో కొంత చేయూత అందించాలన్న ఆలోచనతో ఫ్రీ ఓపీతో పాటు ల్యాబ్ పరీక్షల్లో 30శాతం రాయితీ కల్పించినట్టు తెలిపారు. చిన్న పిల్లల్లో వచ్చే సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ అవి మరింత జఠిలంగా మారకముందే ఆస్పత్రిని సంప్ర దించాలని సూచించారు. రాబోవు కాలంలో ఇలాం టి మరిన్ని వినూత్న కార్యక్రమాలను తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఈ అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 7901626181, 0874229116 నెంబర్లకు సంప్రదించాలని అమృత మల్టీ స్పెషా లిటీ ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఇరుకు బాబురావు తెలిపారు.

**- డా.బాబురావు**
**అమృత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండీ**




## నేడు శ్రీ బాలాజీ హాస్పటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**శామ్, నవంబర్05(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పరిధిలోని ఆంజనేయ స్వామి ఆలయం పక్కన ఉన్న ప్రముఖ శ్రీబాలాజీ హాస్పటల్ ఆధ్వర్యంలో నేడు సుజాత నగర్ మండలం సర్వారం గుడితండా గ్రామ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించ నున్నారు. ఈ క్యాంపులో భాగంగా షుగర్, ఈసీజీ, ఊపిరితిత్తుల పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయనున్నారు. ఈ క్యాంపునకు అత్యంత అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్యులు చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ శ్యామ్ కుమార్(ఎంబీబీఎస్, డీటీసీపీ, ఎఫ్‌సీసీపీ, ఎఫ్‌సీడీ), ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జి.మురళీకృష్ణ ( ఎంబీబీఎస్, ఆర్థో(సర్జన్)), జనరల్ మెడిసిన్ డాక్టర్ ఎస్.కిరణ్‌సాయి కుమార్( ఎంబీబీఎస్, ఎండి( జనరల్ మెడిసిన్)), దంత వైద్యనిపుణురాలు డాక్టర్ టి.షర్మిల(బీడీఎస్(డెంటల్ సర్జన్)) హాజరుకానున్నారు. నిరుపేద ప్రజలకు తమ వంతుగా ఎంతో కొంత సేవ చేయాలన్న ఆలోచనతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని, అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంచి వైద్యం చేయించుకోలేని వారికి తమ ఆస్పత్రి తరపున చేయూత అందించాలన్న దృక్పథంతో మారుమూల ప్రాంతాల్లో మెడికల్ క్యాంపుల నిర్వహణకు శ్రీకారం చుట్టామని శ్రీబాలాజీ హాస్పటల్ యాజమాన్యం తెలిపింది.



### శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల

# గుర్తింపు రద్దు చేయాలి

- బాలుడి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి
- శ్రీనివాస విద్యా నికేతన్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- క్లీనర్ లేకుండా, బస్సు ఫిట్ నెస్ లేకుండా స్కూల్ బస్సు.....
- ముడుపులకు అలవాటు పడి నిబంధనలు గాలికొదిలేసిన మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు

**శామ్, నవంబర్05(కెరటం ప్రతినిధి)**



బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో స్థానిక శ్రీనివాస విద్యా నికేతన్ పాఠశాల బస్సు శుక్రవారం సాయంత్రం విద్యార్థికి ఢీకొన్న ఘటనలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాశం వెంకట్రామి రెడ్డి, రుచిత దంపతుల కుమారుడు షణ్ముఖ్ రెడ్డి అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ పాఠశాల నుండి బస్సు దిగి తిరిగి ఇంటికి వెళు తుండగా విద్యార్థికి బస్సు ఢీకొన్నదనీ, పాఠశాల యాజమాన్యం,డ్రైవర్ నిర్లక్ష్యమే దీనికి కారణమనీ,స్కూల్ బస్సు నిబంధనల ప్రకారం తప్పకుండా బస్సులో క్లీనర్ ఉండాలనీ,బస్సు ఫిట్ నెస్ ఉండాలి కానీ ఇవేవీ లేకుండానే పై అధికారులకు ముడుపులు చెల్లిస్తూ నిబంధనలం తుంగలో తొక్కి యధేచ్చగా బస్సులు నడుపుతున్నారన్నారు.జిల్లా విద్యాశాఖ ఈ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వం న్యాయం చేయాలని,ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనీ, ఇల్లు నిర్మించి ఇవ్వాలనీ, తగు ఎక్స్ గ్రేషియా విద్యార్థి కుటుంబానికి చెల్లించాలని ఆయన కోరారు.పాఠశాలకు అనుమతులు పొందేందుకు తప్పుడు పత్రాలు సమర్పించి వక్ర మార్గంలో అనుమ తులు పొందారన్నారు.పాఠశాలపై దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలనీ ఆయన కోరారు.